క్లుప్తంగా

నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

సోమల: మండలంలో ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగాధరం రాయల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 9 గంటలకు ఇరికిపెంట బంగ్లా వద్ద నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను మంత్రి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు సోషల్ మీడియా సమావేశం

సోమల: పుంగనూరులోని పీఎల్ఆర్ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశం జరుగుతుందని జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్ రాజు, నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల సోషల్ మీడియా సభ్యులు హాజరు కావాలని కోరారు.

నేడు పటాలమ్మ జాతర

పుంగనూరు: పట్టణ సమీపంలోని రామసముద్రం రోడ్డులో వెలిసిన శ్రీపటాలమ్మ అమ్మవారి జాతర ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పూల త్యాగరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. భక్తులు అశేషంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వైభవంగా శని త్రయోదశి పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పలమనేరు: పట్టణ సమీపంలోని గంటావూరు నవాలయంలో త్రయోదశి సందర్భంగా శనివారం శ్రీశనేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేక పూజలు, తిరుప్పావై అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని గంగినాయనపల్లె సమీపంలో వెలసిన శ్రీశనేశ్వరస్వామి ఆలయంలో శనివారం త్రయోదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేక పూజలు, అలంకరణలు జరిగాయి. పెద్ద భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు అనంత పద్మనాభస్వామి తీర్థప్రసాదాలను అందజేశారు.

వ్యాధులపై అవగాహన ఉండాలి

సోమల: విద్యార్థి దశ నుంచే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని పీహెచ్ఎన్ ఇంద్రావతి, సీహెచ్ఓ అమరనాథ్ సూచించారు. శనివారం స్థానిక ఎస్‌కేవీస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి, పొగాకు వల్ల కలిగే అనర్థాలు, దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ గంగాధరం నాయుడు, ఎన్ఎస్ఎస్ అధికారి జయరాం పాల్గొన్నారు.

21న పాత సామగ్రి వేలం

రామకుప్పం: స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న పాత సామాగ్రిని ఈ 21వ తేదీన బహిరంగ వేలం వేయనున్నట్లు ప్రిన్సిపల్ రాజేంద్ర తెలిపారు. ఆసక్తి కలవారు ప్రిన్సిపాల్, ఏ.పీ.ఎస్.డబ్ల్యూ.ఆర్ స్కూల్, రామకుప్పం పేరిట రూ.10 వేలు డీడీ రూపంలో డిపాజిట్‌ను 19వ తేదీ లోపల పాఠశాలలో అందజేయాలన్నారు.

నేడు బలిజల సమావేశం

వి.కోట: పట్టణంలోని పొట్టు భాస్కర లేఅవుట్‌లో ఆదివారం బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు ఆంజినేయలు తెలిపారు. శనివారం పట్టణంలోని బలిజ సంఘ నేతలు ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజినేయులు మాట్లాడుతూ సంఘం నూతన కమిటీ ఏర్పాటు, అభివృద్ధికి తీసుకోవాల్సి అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా బలిజ కులస్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సంఘం సభ్యులు ముకుంద, బాలగురునాథ్, శ్రీనివాసులు, శివ, నాని, పూలనాగ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకుడు భాస్కర్ మృతి

పెద్దపంజాణి: మండలంలోని అప్పినపల్లెకు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, దళిత నాయకుడు టి.భాస్కర్ శనివారం ఉదయం స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతికి వినాయక సేవా ట్రస్టు సభ్యులు, మండల ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, మాల మహానాడు, దళిత ప్రజా సంఘా నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కోసం వినాయక సేవా ట్రస్టు సభ్యులు రూ 5 వేలు ఆర్థిక సాయం చేశారు.

పల్లె ముంగిటే పాలన

గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతితోనే అభివృద్ధి సాధ్యమన్న మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థతో సాకారమైంది. పల్లె ప్రజల అవసరాలు, కష్టాలు తీర్చేలా ఏర్పాటు చేసిన సచివాలయాలు, వలంటీరు వ్యవస్థలతో పూర్తి పారదర్శకంగా.. నేరుగా జనం గడపలోకి సేవలు అందుబాటులోకి వచ్చాయి. పెన్షన్ నుంచి ఇంటి పట్టా వరకు ఏది కావాలన్నా నీటి సమస్య నుంచి రెవెన్యూ సమస్యల వరకు సర్టిఫికెట్ల నుంచి శిశు సంక్షేమం వరకు అన్ని పనులూ సచివాలయాల ద్వారానే పూర్తవుతుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కుప్పం మండలంలో 34 సచివాలయాల ద్వారా సేవలు అందుతున్నాయి.

- సచివాలయాలతో గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు
- మండల కేంద్రం చుట్టూ తిరిగే కష్టాలకు తెర
- లబ్ధిదారులకు సమయం, ఖర్చు ఆదా
- అందుబాటులో 540 సేవలు
- పారదర్శకంగా పథకాల అమలు



లక్ష్మీపురం సచివాలయం



దళవాయి కొత్తపల్లి సచివాలయం

కుప్పంరూరల్: సచివాలయాలు సేవాలయాలుగా జనం మన్ననలు అందుకుంటున్నాయి. 2019 అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా మండలంలో 34 గ్రామ సచివాలయాలు ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం మారుమూల గ్రామాల నుంచి ప్రజలు మండల కేంద్రం చుట్టూ తిరిగే కష్టాలకు సచివాలయాలతో తెర పడింది. సచివాలయాల ద్వారా గ్రామస్థాయిలోనే జనం బాధలు, అవసరాలు తీర్చే పటిష్టమైన యంత్రాంగం అందుబాటులోకి వచ్చింది. దీనికి అనుబంధంగా గ్రామ వలంటీర్ల వ్యవస్థ తోడు కావడంతో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం, వాటిని అందుకోవడం వంటివి ఇంటి ముంగిటనే జరిగిపోతోంది. గతంలో పనులు మానుకుని వ్యయ ప్రయాసలతో మండల కేంద్రానికి వెళ్లినా కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వచ్చేది. సచివాలయాల ద్వారా ఒకే ప్రాంగణంలో దాదాపు 35 ప్రభుత్వ శాఖల పనులు చేయించుకునే అవకాశం కలిగింది. ప్రతి సేవకు నిర్ణీత సమయాన్ని ప్రభుత్వం నిర్దేశించడంతో సచివాలయ సిబ్బంది గడువులోపే ఆయా పనులు పూర్తి చేస్తున్నారు. అన్ని పథకాల వివరాలు, లబ్ధిదారుల జాబితాలను పాదర్శంగా నోటీసు బోర్డుల్లో ప్రదర్శిస్తున్నారు.

కుప్పం మండల వివరాలు

మండలంలోని కుటుంబాలు –	21,803
సచివాలయాలు –	34
సొంత భవనాలు –	34
సచివాలయ సిబ్బంది –	167
మండలంలోని వలంటీర్లు –	618
అందుబాటులోని శాఖలు –	35
అందుబాటులోని సేవలు –	540
ఆధార్ కేంద్రాలు ఉన్న సచివాలయాలు –	4

వ్యయ ప్రయాసలు తప్పాయి



“ గతంలో కార్యాలయాల్లో ఏ పని కావాలన్నా మండల కేంద్రం కుప్పానికి వెళ్లాల్సి వచ్చేది. ఒక్కోసారి రోజంతా అక్కడే గడపాల్సి వచ్చేది. అధికారులు అందుబాటులో లేకున్నా, పని పూర్తి కాకున్నా మళ్లీ, మళ్లీ మండల కేంద్రం చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ బాధలు తప్పాయి. కష్టం లేకుండా ఇంటి దగ్గర్లోనే గ్రామ సచివాలయంలో త్వరగా పనులు పూర్తి అవుతున్నాయి. సమయం ఆదాతో ఇతర పనులు చేసుకునే వెసులుబాటు లభిస్తోంది. – అరుణ్, డీకేపల్లె

పనులు వేగంగా అవుతున్నాయి



సచివాలయంలో అధికారులు అందుబాటులో ఉంటున్నారు. త్వరగా పనులు చేస్తున్నారు. గతంలో మండల ఆఫీసులకు పనిపై వెళితే అన్ని ఊర్ల నుంచి జనం అక్కడికి రావడంతో కిక్కిరిసేవి. పనుల ఒత్తిడితో అధికారులు ఇబ్బంది పడేవారు. ఇప్పుడు ప్రశాంతంగా ఊర్లోనే పనులు అవుతున్నాయి. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం – చలపతినాయుడు, టీలేపల్లి

గ్రామంలోనే అన్ని సేవలు



మా గ్రామం గుడ్లనాయన పల్లె. మండల కేంద్రం నుంచి 8 కిమీ మీటర్ల దూరం. ఏ పని కావాలన్నా కుప్పానికి రావాల్సిందే. అక్కడ అధికారులు బిజీగా ఉండడంతో రోజంతా మండల కేంద్రంలోనే గడపాల్సి వచ్చేది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో గ్రామంలోనే పనులు అవుతున్నాయి. పక్కింటికి వెళ్లినట్లు సచివాలయంలో ప్రభుత్వ సేవలు అందుకుంటున్నాం. – గణపతి, గుడ్లనాయనపల్లె

సొంత బిడ్డలా సేవలు

వలంటీర్లకు వందనం

పలమనేరు: పలమనేరు మండలం సముద్రపల్లెకు చెందిన సుబ్రమణ్యం(62) వలంటీర్ లక్ష్మిని సొంత బిడ్డలా అభిమానిస్తున్నారు. వారికి ఏ కష్టం వచ్చినా వలంటీర్ ఆదుకుంటోంది. రెండేళ్ల కిందట సుబ్రమణ్యం ఆరోగ్య సమస్యలతో ఇంటికే పరిమితమైయ్యారు. పిల్లలు పట్టించుకోలేదు. వలంటీర్ లక్ష్మి ఆయనకు ఆరోగ్య పింఛన్ వచ్చేలా దరఖాస్తు చేయించి మంజూరు చేయించింది. ఇప్పుడు ప్రతినెలా ఠంచనుగా రూ.5వేల పింఛన్ అందుతోంది. ఇల్లు లేక పోవడంతో దరఖాస్తు పత్రాలను అందించి వారికి జగనన్న ఇల్లు మంజూరు చేయించింది. ప్రస్తుతం ఇల్లు నిర్మాణ దశలో ఉంది. వారి ఇంటికి సంబంధించి ఏ సమస్య వచ్చినా వలంటీరే చూస్తోంది.



సుబ్రమణ్యంకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ లక్ష్మి

నా సొంత బిడ్డలకంటే ఎక్కువ...



అయ్యా... నా బిడ్డలకంటే మా వలంటీర్ నాకు ఎక్కువ. ఎందుకుంటే మా ఇంట్లో అన్ని సమస్యలను ఆమె పరిష్కరిస్తోంది. నాకు పింఛన్ మొదలు, ఇంటిదాకా అన్నీ ఆమె మంజూరు చేయించింది. సొంత పిల్లలు పట్టించుకోక పోయినా వలంటీర్ వల్ల చాలా మేలు జరుగుతోంది. వలంటీర్ వ్యవస్థను పెట్టిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి నూరు కాలాల పాటు చల్లగా ఉండాలయ్యా.

– సుబ్రమణ్యం, సముద్రపల్లె, పలమనేరు మండలం

తక్కువ ధరకే సోనా మసూరి

పలమనేరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో తక్కువ ధరకే సోనామసూరి బియ్యం విక్రయించే ప్రత్యేక కౌంటర్లను ఆర్‌డీవో శివయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రంలో సోనా మసూరి బియ్యం కిలో రూ.44.50 పైసలకే విక్రయిస్తారని తెలిపారు. ఇదే బియ్యం బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.55కు పైగా ధర ఉంటుందని తెలిపారు. పట్టణంలోని కొత్తపేట కసాయివీధిలోని హేమకుమార్ హోల్‌సేల్ బియ్యం దుకాణం, మరో దుకాణంలో బియ్యాన్ని కొనుగోలు చేయవచ్చని తెలిపారు. తహసీల్దార్ కుప్పుస్వామి, డీటీ సూర్యప్రకాష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యం అమ్మాలని జిల్లా జాయింట్ కలెక్టరు శ్రీనివాసులు తెలిపారు. కల్లూరులో శని వారం నాణ్యమైన బియ్యంను ప్రత్యేక కౌంటర్ల ద్వారా అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సివిల్ సప్లయిస్ డీఎం మోహన్, తహసీల్దారు శేషాగిరిరావు, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, రెడ్డీశ్వరరెడ్డి, ముర్వత్‌బాషా, ఎన్ఎస్‌రెడ్డి ప్రకాష్ పాల్గొన్నారు.



విక్రయ కేంద్రాన్ని ప్రారంభించి ఓ వ్యక్తికి బియ్యం అందిస్తున్న ఆర్‌డీఓ శివయ్య

19,20 తేదీల్లో మంత్రి పెద్దిరెడ్డి పల్లెబాట

శాంతిపురం: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 19, 20 తేదీల్లో శాంతిపురం మండలంలో పల్లెబాట నిర్వహించనున్నారని ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. మంత్రి పర్యటన ఏర్పాట్లపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. భరత్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. బుధవారం సొన్నేగానిపల్లె పంచాయతీలో పర్యటన ప్రారంభమై గురువారం కెనమాకులపల్లె పంచాయతీలో ముగుస్తుందన్నారు. పర్యటన పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణమూర్తి, నాయకులు రఘురామిరెడ్డి, వినోద్‌కుమార్, విజయకుమార్, సుబ్రమణ్యం, వీరభద్రప్ప, ఏవీ జయరాం, గౌస్‌బేగ్, గజ్జల రమేష్, మురళీమోహన్‌రెడ్డి, చలపతి, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

సదుం: మండలంలోని ఎర్రాతివారిపల్లె కోటమలై అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అయ్యప్ప మాలధారణ చేపట్టారు. ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలను అందజేశారు.



మాల ధరిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

యువ జంటలకు ఎంపీ ఆశీర్వాదం



నిస్సార్ దంపతులతో ఎంపీ మిథున్‌రెడ్డి

పుంగనూరు: రాజంపేట పార్లమెంటు సభ్యుడు, లోక్ సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి శనివారం ఎంపీ రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలసి పట్టణంలో పర్యటించారు. పట్టణంలో పీఎల్ఆర్ ఫ్రూట్ మర్చంట్స్ అధ్యక్షుడు మహమ్మద్ కుమార్ నిస్సార్ అహమ్మద్‌కు వివాహం జరిగింది. వారి ఇంటికి వెళ్లి కొత్తజంటను ఎంపీ ఆశీర్వదించారు. అలాగే యూనస్ అనే యువకుడి వివాహం నిశ్చితార్థ కార్యక్రమంలో ఎంపీలు పాల్గొని యువ జంటలను అభినందించారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మైనారిటీ సెల్ రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

22న ప్రత్యేక లోక్ అదాలత్

పలమనేరు: పలమనేరు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో ఈనెల 22వ తేదీన జరిగే ప్రత్యేక లోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక కోర్టులో శనివారం ఆయన పోలీసులు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రత్యేక లోక్ అదాలత్‌లో ఎటువంటి కేసులనైనా రాజీ చేసుకొనే వెసులుబాటు ఉంటుందన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, కక్షిదారులు అనవసరమైన పంతాలకు పోకుండా కేసులను రాజీ చేసుకుని శాంతి పూర్వకంగా జీవించాలని సూచించారు. ప్రి లిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా ఎంవీ కేసులు, ఎల్ఏ కేసులను రాజీ చేసుకునేందుకు ఇది మంచి అవకాశమన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి ఇది ఎంతో మంచిదని, ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కామయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై చర్యలు తప్పవని, పోలీసులు అవగాహన కల్పించాలన్నారు. సీఐ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసరావు

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

పుంగనూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నట్లు జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషాతో కలసి గాంధీనగర్, సనా కాంపౌండు, నేతాజీనగర్, తూర్పుమొగశాల ప్రాంతాల లబ్ధిదారులతో జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా 231 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. నాగభూషణం మాట్లాడుతూ ఏ కారణం చేతనైనా ప్రభుత్వ పథకాలు అందకుండా ఉంటే అలాంటి వారిని గుర్తించి లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. ఈనెలాఖరులోపు సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి సమస్యలు తెలుసుకుని, పరిష్కరించి నివేదికలు మంత్రి పెద్దిరెడ్డికి సమర్పిస్తామన్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, వైస్ చైర్మన్లు నాగేంద్ర, లలిత, కౌన్సిలర్లు కాంతమ్మ, కిజర్‌ఖాన్, కాళిదాసు, కన్వీనర్ వరదారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండవీటి నరేష్, గౌస్ పాల్గొన్నారు.



పుంగనూరు: ధ్రువపత్రాలు అందజేస్తున్న నాగభూషణం, అలీమ్‌బాషా

147మందికి సర్టిఫికెట్ల పంపిణీ

పలమనేరు: మండలంలోని కూర్మాయి సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. దరఖాస్తుదారులకు 147 సర్టిఫికెట్లను ప్రజాప్రతినిధులతో కలసి అధికారులు అందించారు. ఎంపీడీవో విధ్యాసాగర్ మాట్లాడుతూ సర్టిఫికెట్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడేబాధ లేకుండా గ్రామాల్లోనే అందజేస్తున్నామని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ కిశోర్‌నాయక్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌బాలాజీ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి రంగనాథం, సర్పంచ్ చెంగమ్మ, నాయకులు చెంగారెడ్డి, రాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు నాగరత్న, సచివాలయాల కన్వీనర్ తిరుమలేష్, పంచాయతీ కార్యదర్శి విజయ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని సింగసముద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దరఖాస్తుదారులకు వివిధ సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ సుబ్రమణ్యం, వైఎస్సార్ సీపీ మండల కో–కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ చిన్నతాయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు అశ్విని, ఎంపీడీఓ రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే

పులిచెర్ల(కల్లూరు): ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులందరికీ జగనన్న సురక్ష పథకంలో అవసరమైన సర్టిఫికెట్లు, పథకాలు అందిస్తున్నట్లు ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ మురళీధర్ తెలిపారు. శనివారం కల్లూరు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దరఖాస్తుదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. నాయకులు ముర్వత్‌బాషా, రెడ్డీశ్వరరెడ్డి, ఎన్ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు : సర్టిఫికెట్ల పంపిణీ



రామకుప్పం : ధ్రువీకరణ పత్రాల అందజేత



కల్లూరు : సర్టిఫికెట్ల పంపిణీ

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

పలమనేరు: పలమనేరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న తొమ్మిది అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్ పోస్టులకు అర్హత కలిగిన వారు ఈనెల 22లోపు దరఖాస్తు చేసుకోవచ్చని సీడీపీవో ఇందిరాప్రియదర్శిని శనివారం ఓ ప్రకటనలో సూచించారు. పూర్తి వివరాలకోసం సీడీపీవో కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు.

సదుం: మండలంలో ఖాళీగా ఉన్న రెండు అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐసీడీఎస్ సూపర్‌వైజరు మల్లీశ్వరి శనివారం తెలిపారు. ఊటుపల్లె సచివాలయ పరిధిలోని పుట్టావారిపల్లెలో అంగన్‌వాడీ కార్యకర్త, ఎర్రాతివారిపల్లె పరిధిలోని పాపిరెడ్డిగారిపల్లెలో సహాయకురాలి పోస్టులు ఖాళీగా ఉన్నట్టు చెప్పారు. రెండు ఓసీ జనరల్‌కు రిజర్వ్ చేసినట్టు తెలియజేశారు. అర్హులు ఈనెల 22 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

108లో ప్రసవం

రొంపిచెర్ల: మండలంలోని బొమ్మాయిగారిపల్లె సమీపంలో 108 వాహనంలో గర్భిణి ప్రసవించింది. వివరాలు.. వాల్మీకిపురానికి చెందిన కొందరు కూలీలు బతుకుదెరువు కోసం రొంపిచెర్లకు వచ్చి ఇటుకల బట్టీల్లో పని చేస్తున్నారు. గణేష్ భార్యతో మీనాతో కలిసి బొమ్మయ్యగారిపల్లె పంచాయతీ రామచంద్రాపురం కాలనీ సమీపంలోని ఇటుకల బట్టీలో పని చేస్తున్నారు. మీనా నిండు గర్భిణిగా ఉంది. శనివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో 108కి సమాచారం ఇచ్చారు. 108 వాహనంలో ఆమెను అన్నమ్మయ్య జిల్లా పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే నొప్పులు తీవ్రం అయ్యాయి. 108 సిబ్బంది వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి కాన్పు చేశారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు. వారిని పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



బిడ్డను తల్లికి అందజేస్తున్న 108 సిబ్బంది

సమస్యలు పరిష్కరించాలని వినతి

పలమనేరు: పట్టణంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలమనేరు పరిరక్షణ సమితి శనివారం పోలీసులు, అధికారులకు విన్నవించింది. గుడియాత్తం సర్కిల్‌లో దుర్గంధం, వారపుసంతలో పారిశుధ్య లోపం, జెడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద ఆక్రమణలు, కళాశాలలు వదిలినప్పుడు యువకులు బైక్‌లను వేగంగా నడుపుతూ భయాందోళనలు కలిగించడం తదితరాలను విన్నవించారు. ఈ సమస్యలను తప్పక పరిష్కరిస్తామని సీఐ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ తెలిపారు. పీపీఎస్ నాయకులు సిద్దయ్య, పొన్నుడి, నరసింహులు, విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంటావూరులో ఫీవర్‌సర్వే



సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

పలమనేరు: మున్సిపాలిటీలోని గంటావూరులో స్థానిక వైద్యశాఖ అధికారులు శనివారం ఫీవర్ సర్వేను నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జ్వర పీడితుల వివరాలను సేకరించారు. అధికారులు మాట్లాడుతూ వలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఎవరైనా వ్యాధులతో బాధపడుతుంటే యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, ఇళ్ల వద్ద నీటిని నిల్వ ఉంచకుండా చూడాలన్నారు. డ్రైడేను కచ్చితంగా పాటించాలని సూచించారు. సబ్‌యూనిట్ ఆఫీసర్ జయశంకర్ సిబ్బంది పాల్గొన్నారు.